

ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నాగేందర్

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

● కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 13: విద్యార్థి దశనుంచే ట్రాఫిక్‌పై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. బుధవారం లింగంపల్లిలోని 'శ్రీచైతన్య స్కూల్' విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ హాజరై ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్లపై సురక్షితమైన ప్రయాణానికి ట్రాఫిక్‌రూల్స్ తప్పనిసరి పాటించాలన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించినప్పుడే సురక్షితమైన ప్రయాణానికి వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వీరేశం గౌడ్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవసరమైన దుస్తులను తీసుకువెళ్తున్న చిన్నారులు

## 'సంస్కృతి' విద్యార్థుల చేయూత

● అనాథ చిన్నారులకు పాత వస్తువుల అందజేత

కొండాపూర్, డిసెంబర్ 13: చిట్టి మనస్సులతో పెద్ద ఆలోచన చేశారు కొందరు చిన్నారులు. తమ ఇండ్లలో వినియోగించని పాత వస్తువులను సేకరించి, అవసరమైన వారికి వాటిని అందించేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'సంస్కృతి' విద్యా సంస్థల విద్యార్థులు తమ ఇండ్లతో పాటు ఇతరుల వద్ద నిరుపయోగంగా ఉన్న పుస్తకాలు, బ్యాగులు, బట్టలు, ఇతర సామగ్రిని సేకరించారు. బుధవారం మదీనగూడలోని సంస్కృతి ఎక్సలెన్సీ స్కూల్‌లో సేకరించిన సామగ్రిని పంపిణీ చేశారు. వీటితో పాటుగా చిన్నారులు తాము దాచుకున్న డబ్బులతో వంట నూనెలు, పప్పులు, ఇతర సామగ్రిని అందజేశారు. చిన్న వయస్సులో పెద్ద మనస్సుతో ఇతరులకు సాయం చేసేందుకు ముందుకు వచ్చిన విద్యార్థులను కరస్పాండెంట్ లక్ష్మణ్ మంగళవారపు ప్రత్యేకంగా అభినందించారు.



ఆనందం వ్యక్తం చేస్తున్న చిన్నారులు

## నూతన ఓటరు నమోదు షురూ..

జూబ్లీహిల్స్, డిసెంబర్13: పార్లమెంట్ ఎన్నికలకు నూతన ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుంది. బుధవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో నూతన ఓటరు నమోదు, సవరణల కార్యక్రమం ప్రారంభించారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులను ఓటరు జాబితాలో నమోదు చేస్తున్నారు. ఈ మేరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ-2024 కార్యక్రమాన్ని చేపడుతున్నారు. జీహెచ్ఎంసీ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి నూతన ఓటరు నమోదు, సవరణలు చేపట్టనున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలకు ముందు జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో 3,56,995 మంది ఓటర్లుండగా కొత్తగా 28,270 మంది ఓటర్లు పెరగడంతో 3,85,265 మంది ఓటర్లు నమోదయ్యారు. తాజాగా చేపడుతున్న స్పెషల్ డ్రైవ్‌తో జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో ఓటర్ల సంఖ్య మరింత పెరగనుందని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.



శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న నగర సంఘం నేతలు శేఖర్‌సాగర్ తదితరులు



శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న మియాపూర్ డివిజన్ మయూరీనగర్‌కు చెందిన మహిళలు

# మీ ప్రేమాభిమానం ఎన్నటికీ మరువను

● శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు హ్యాట్రిక్ ఎమ్మెల్యే గాంధీ భరోసా

మియాపూర్, డిసెంబర్13: శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించిన అరెకపూడి గాంధీకి శుభాకాంక్షలు వెల్లువ కొనసాగుతున్నది. నగర సంఘం శేఖర్‌సాగర్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి, హఫీజ్‌పేట్‌కు చెందిన సంఘం నేతలు, హఫీజ్‌పేట్, చందానగర్ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నేతలు ఊరిటి వెంకట్‌రావు, భగత్, మధు, శ్రావణ్, వీరేందర్, మియాపూర్ డివిజన్ మయూరీనగర్, వివేకానందనగర్ ఏఎస్ రాజునగర్ సహా ఆయా డివిజన్లకు చెందిన పార్టీ నేతలు, మహిళా నేతలు చంద్రిక, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే గాంధీని బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజల సంపూర్ణ ఆశీర్వాదంతోనే మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచానని, వారి అభిమానాన్ని ఎన్నటికీ మరువబోనన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ప్రతిపక్షంలో ఉండి ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు.



హ్యాట్రిక్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఏఎస్ రాజునగర్ కాలనీవాసులు

## రోడ్లపై భవన నిర్మాణ వ్యర్థాలు వేయొద్దు

జూబ్లీహిల్స్, డిసెంబర్13: రోడ్లపై భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తే చర్యలు తీసుకుంటామని యూసుఫ్‌గూడ సర్కిల్ ఏఎంఓహెచ్ డాక్టర్ కెవిస్ రవి హెచ్చరించారు. బుధవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను శానిటరీ సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. ఎర్రగడ్డ ప్రేమ్‌నగర్, సుల్తాన్ బాగ్ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి గుర్తు తెలియని వ్యక్తులు వేసిన భవన నిర్మాణ వ్యర్థాలను ప్లాక్లైనర్‌తో తొలగించి తరలించారు. ఈ సందర్భంగా ఏఎంఓహెచ్ డాక్టర్ రవి మాట్లాడుతూ ఇంటి యజమానులు సమాచారమిస్తే భవన నిర్మాణ వ్యర్థాలను జీహెచ్ఎంసీ వాహనాల్లో తరలిస్తామని తెలిపారు. రోడ్లపై వ్యర్థాలను పారబోసి ఇతరులకు అసౌకర్యం కలిగించవద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.



ఎర్రగడ్డ ప్రేమ్‌నగర్‌లో భవన నిర్మాణ వ్యర్థాలను ప్రొక్లైనర్‌తో తొలగిస్తున్న సిబ్బంది

## ఎన్నికల హామీలను అమలు చేస్తాం: జగదీశ్వర్ గౌడ్

మియాపూర్, డిసెంబర్13: ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుధవారం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ బస్టాపులో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం 'మహాలక్ష్మి' పథకంతోపాటు ఆరోగ్యశ్రీ రూ.10 లక్షల సేవలపై ఆయన ప్రయాణికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పడిన రెండురోజుల్లోనే రెండు హామీలను వెనువెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని, మిగిలిన హామీలను 100 రోజుల్లో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భానుప్రసాద్, వెంకట్, కపిల్‌రాజు, బసంత్, యాదగిరి, శిరీష, శ్రీనివాస్, డివిజన్ల నేతలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు రాజకీయ సాధికారత అవసరం

● విశ్రాంత ప్రొఫెసర్, డాక్టర్ రమా మేల్కొటే

మాదాపూర్, డిసెంబర్13: రాజ్యాంగం ప్రకారం మహిళలకు సమాన హక్కులు ఉన్నప్పటికీ మహిళల పరిస్థితుల్లో మాత్రం మార్పు రావడం లేదని, మహిళలకు రాజకీయ సాధికారత ఎంత అవసరమని ప్రముఖ సామాజిక కార్యకర్త, విశ్రాంత ప్రొఫెసర్, డాక్టర్ రమా మేల్కొటే అన్నారు. కొండాపూర్‌లోని 'సీఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో బుధవారం నీలం రాజశేఖర్‌రెడ్డి రీసెర్చ్ సెంటర్‌లో 'మహిళా సాధికారత సదస్సు'ను నిర్వహించారు. సీఆర్ ఫౌండేషన్ కమిటీ సభ్యులతో కలిసి రమా మేల్కొటే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పుడున్న హక్కులను కూడా మహిళలు సుదీర్ఘ పోరాటాలతోనే సాధించుకున్నారని, మహిళల ప్రాతినిధ్యం పార్లమెంట్, అసెంబ్లీల్లో చాలా అవసరమన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు 1996లో ప్రవేశపెడితే అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం వల్లే పార్లమెంట్‌కు రావడానికి 27 ఏండ్లు పట్టిందని ఏఐటీయూసీ జాతీయ కార్యదర్శి డాక్టర్ విజయలక్ష్మి ఎద్దేవా చేశారు.



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ రమా మేల్కొటే

**IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD**

**W.P. No. 14928 of 2022**

Between:-
Preethi Bai W/o. Dinesh Singh ....Petitioner.
AND
1). The State of Telangana and others, ...Respondents.

To,
4). K.C. M. Reddy S/o. Masthan Reddy, Age: Major, Occ: Business, R/o. H. No. 10-1-18/27, Shyam Nagar, Hyderabad.
5). K. Brahmaiah S/o. K. Venkateshwarlu, Age: 64 Years, Occ: Business, R/o. Hanuman Tekdi, Hyderabad.
6). Lakshmi Narayana S/o. V. Radha Krishna Murthy, Age: 48 Years Private Service, R/o. H. No.9-4-800/11/ A, Salarjung Colony, Hyderabad.
7). G. Apparao S/o. G. Pydiayya, Age:71 Years, Occ: Business, R/o. H.No.13-6-438/A/89, Satayanarayana Nagar, Gudi Malkapur, Karwan, Hyderabad, ...Respondents No. 4 to 7.

Take notice that, my client Smt. Preethi Bai W/o. Dinesh Singh, filed a Writ Petition in W. P. No. 14928 of 2022, before Hon'ble High Court at Hyderabad with a prayer to issue an order or direction more particularly one in the nature of writ of mandamus or any other appropriate writ directing the respondents No.2 and 3, to consider the representations of the petitioner dated. 24-12-2021, not to entertain sale deed or any other conveyance deed in regarding with the properties i.e., the agricultural land admeasuring Ac. 5.17 gts in Sy. No. 176, Ac. 1.17 gts in Sy. No. 236/1, Ac. 1.25 gts in Sy. No. 236/2, and Ac. 7.02 gts in Sy. No.237, situated at Puppalaguda Village, Rajendra Nagar Mandal, Ranga Reddy District, if submitted by the respondents No. 4 to 7, or any other persons claiming through them, the Hon'ble High court ordered notice for your appearance either in person or through counsel, on or before 03-01-2024, otherwise the case will be decided in accordance with Law, hence this notice.

"As per Hon'ble High Court Order"

K.VENUMADHAV, Advocate
High Court for the State of Telangana,
R/o. H.No.11-9-209 (New), (11-9-88/5 Old)
Anasuya Nilayam, Road No. 2-B,
Laxminagar Colony, Kothapet, Hyderabad-035,
Cell No:9848111310, 040-24140312.